## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ రూరల్,ఆగస్టు 15(ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం గంగరాజు నగర్ రూరల్ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నానాజీ మీడియాతో మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు ప్రాణ త్యాగం చేసి బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని కాపాడి మనకు స్వాతంత్రం తీసుకు వచ్చిన అమరవీరులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు,జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పట్టించుకోని అధికారులు



**రౌతులపూడి, ఆగస్టు 15( ప్రభాతవార్త ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్వాతంత్ర దినోత్సవంన పూలమాలవేసి నివాళులు అర్పించని పరిస్థితి నెలకొంది. సమీకృత వసతి గృహ ఆవరణలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని హాస్టల్ వార్డెన్ పట్టించుకున్న దాఖలు లేవు. ఈనాటి స్వాతంత్ర ఫలాలు అందించిన స్వాతంత్ర పోరాట యోధుల్లో అంబేద్కర్ ఉన్నారు. హాస్టల్, తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహం ఉన్నప్పటికీ అధికారులు, నాయకులు స్పందించి పూలదండ వేసి స్మరించలేదు. త్రివర్ణ పతాకం ఎగరవేశామా? విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు, మిఠాయిలు పంపిణీ పై చూపిన శ్రద్ధ విగ్రహానికి పూలదండ వేద్దామా అనే ఆలోచన చేసిన వారు లేరు. స్వాతంత్రం రోజున అంబేద్కర్ను విస్మరించడంపై పలువురు బహిరంగంగా వెల్లడించారు.

## డిప్యూటీ తాసిల్దార్‌కు ప్రశంసా పత్రం



**రౌతులపూడి, ఆగస్టు 15( ప్రభాతవార్త ):** రౌతులపూడి మండలం డిప్యూటీ తాసిల్దార్ పి వి వి. సత్యనారాయణఅందించిన సేవలకుడిప్యూటీ సీఎం కే పవన్ కళ్యాణ్ గురువారం ప్రశంస పత్రం అందజేశారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మోహన్, ఆర్డీవో సీతారామారావుకు డిటి అభినందనలు తెలిపారు. విఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, డీలర్లు, కార్యాలయ సిబ్బంది డి.టి.సత్యనారాయణ ను అభినందించారు.

## రియల్ స్టార్ శ్రీహరిని

# ఆదర్శంగా తీసుకోవాలి..



**అంబాజీపేట,ఆగస్టు 15, ప్రభాతవార్త..** తెలుగు చిత్ర సీమలో రియల్ స్టార్ గా వెలుగొందిన రఘుముద్ర శ్రీ హరి 60వ జయంతిని అంబాజీపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూలు ఎదురుగా ఉన్న శ్రీ హరి విగ్రహానికి ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. అనంతరం శ్రీహరి అభిమానులు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ శ్రీహరి సమాజ సేవ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి యువత శ్రీహరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూదాబత్తుల రాము,గోదాశి బాబి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి), కామిశెట్టి మధుబాబు, ఈతకోట సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందిస్తే ప్రజల్లో గుర్తింపు.

**మామిడికుదురు.ఆగస్టు15 ప్రభాతవార్త.** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తేనే ఉద్యోగులకు ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని మామిడికుదురు మండలం నగరం, పి.గన్నవరం ఎస్.ఐ.లు చైతన్య కుమార్,శివ కృష్ణ పేర్కొన్నారు. ఇంతకాలం నగరం ఎస్.ఐ.గా విధులు నిర్వహించి మలికిపురం బదిలీ అయిన పి.సురేష్ కు మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ లో ఎస్.ఐ.లు పాల్గొన్నారు.ఈసందర్భంగా పలు పార్టీల నాయకులు పూల మాలలు వేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.వారు మాట్లాడుతూ ఎస్.ఐ. సురేష్ విధి నిర్వహణలోమంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు.



## ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు..



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సిటీ ఆర్ట్స్ కళాశాల లో పంద్రాగస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీసుల గౌరవ వందనం అనంతరం జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలకు సంబంధించి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధత గురించి మంత్రి కందుల దుర్గేష్ వివరించి జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఎందరో మహానుభావుల త్యాగఫలం అనే సందర్భాన్ని గుర్తు చేశారు...నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా చూపరులను ఆకర్శితులను చెసిన వారికి ప్రసాంశాపత్రాలు బహుకరించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అనంతరం జాతీయ గీతాలతో అధికారుల్ని స్థానికుల్ని అలరించిన చిన్నారుల దగ్గరికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విముక్తి పొందిన రాష్ట్రంలో మంత్రిగా ప్రజలకు సేవ చేయడం గర్వకారణం అన్నారు.

## వైద్య రంగంలో సేవలకు..

# ఉత్తమ సేవా పురస్కారం

# అందుకున్న డాక్టర్ కారెం రవితేజ



**కోనసీమ బ్యూరో, ఆగస్టు 15 ప్రభాతవార్త** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గౌరవ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, గౌరవ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా అమలాపురం ఏరియా ఆసుపత్రిలో వైద్యరంగంలో విశిష్ట సేవలకు గాను డాక్టర్ కారెం రవితేజ ఎండి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీమతి టి. నిషాంతి, జిల్లా ఎస్పీ , జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వైద్య రంగంలో రోగులకు తనదైన శైలిలో అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకోవటం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ కారం రవితేజ అన్నారు. ఈ సందర్భంగా అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రి డి సి హెచ్ ఎస్ కార్తీక్ రెడ్డి, ఆసుపత్రి సూపర్డెంట్ శంకర్రావు తో పాటు పలువురు డాక్టర్లు రవితేజను పూలమాలలతో అభినందించారు.

## ఉత్తమ ప్రశంస పత్రం మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న సమాచార ఉద్యోగి చిట్టిరాజు



**అమలాపురం రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త** జిల్లా సమాచారం పౌర సంబంధాధికారి కార్యాలయం అమలాపురం కోనసీమ జిల్లా ఉద్యోగి ఎన్ చిట్టి రాజు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ ,జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. సమాచార శాఖలో బాధ్యతాయుతంగా పనిచేసినందుకు అవార్డు రావడం ఆనందంగా ఉందని చిట్టిరాజు విలేకరులు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**కె గంగవరం ఆగస్టు 15(ప్రభాత వార్త):** కె గంగవరం మండలం అన్ని గ్రామాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయం,తాసిల్దార్ కార్యాలయం పంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.గంగవరం ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ పెంటపాటి శివ నారాయణ,శ్రీదేవి ఫర్టిలైజర్ యాజమాన్యం నేమాని సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు,పుస్తకాలు,పెన్నులు,బహుమతులు అందజేశారు.జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కూటమి నాయకులు పాల్గొన్నారు...

## భాష్యం స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం రూరల్ ఆగస్టు 15, ప్రభాతవార్త** భాష్యం స్కూల్ బాబానగర్ బ్రాంచిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఝాన్సీ లక్ష్మీ వేష ధారిణి చిన్నారి జస్విత జెండా అవిష్కరణ చేయగా ప్రిన్సిపాల్ కెవివి సత్యనారాయణ స్వాతంత్ర్య పోరాటం, ప్రాధాన్యత విద్యార్దులకు వివరించారు. అనంతరం విద్యార్దులు సాంస్కృతిక, పిరమిడ్ ప్రదర్శన కార్యక్రమాలు అలరించాయి. భాష్యం విద్యాసంస్థల జోనల్ అధికారి ఎన్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్దులు తల్లితండ్రులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## కందుకూరి సంస్థలో పారదర్శకత పాటించాలి

### - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం టౌన్ ఆగష్టు 15,ప్రభాతావార్త** కందుకూరి వీరేశలింగం స్థాపించిన హితకారిణి సమాజం ఆధ్వర్యంలోని విద్యాసంస్థలు ఆయన ఆశయానికి తూట్లు పొడుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మండిపడ్డారు. స్థానిక ఎస్.కె.ఆర్ డి.ఈ.డి కళాశాలలో డి యి.డి పూర్తిచేసిన విద్యార్థిని సర్టిఫికెట్ నందు పేరు తప్పు పడినందున సరి చేయించి ఇవ్వాలని హితకారిణి సమాజం ఈవో కి అర్జీ పెట్టుకుని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. వివరాలు అడిగితే ఇవ్వకుండా విద్యార్థినుల నుండి ఫీజులు కట్టించుకోవడం సరికాదని ఈ.ఓ కు ఫోన్ చేసి మాట్లాడారు. కందుకూరి ప్రతిష్టను దృష్టిలోపెట్టుకుని పారదర్శకతతో ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని కోరారు.

## 78వ స్వతంత్ర వేడుకలో పారిశుద్ధ్య

# కార్మికులకు అరుదైన సన్మానం..



**సఖినేటిపల్లి ఆగష్టు 15, ప్రభాత వార్త :** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సఖినేటిపల్లి లంక ఉన్నత పాఠశాల నందు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గునిశెట్టి మల్లిఖార్జునరావు అన్నపూర్ణ లు సర్పంచ్ ఆధ్వర్యంలో 78 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సఖినేటిపల్లి లంక పంచాయతీ పారిశుద్ధ కార్మికులైన పి అప్పారావు, వెంకటరమణ దంపతులను పూలమాల వేసి నూతన వస్త్రాలతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరురాలు రేపూరి రాజేశ్వరి యేసు నరసింహారాజా, ఎస్ ఎం సి చైర్మన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ఏ పి ఎన్ జీ సి స్టేట్ మోనటరింగ్ ఆఫీసర్ జి ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ

#### ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శంఖవరం ఆగస్టు 15 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని బావి భారతదేశానికి విద్యార్థులే వెన్నెముక అని, విద్యార్థులు విద్యతో పాటు దేశభక్తి కలిగి ఉండాలని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు . మండల కేంద్రమైన శంఖవరంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు లో ఆమె పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు వందేమాతర గీతం ఆలపించినారు .తదుపరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాటి స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితన్ని మనము అనుభవిస్తున్నామని, స్వతంత్ర పోరాట యోధులను కొనియాడారు. జాతీయ నాయకులు త్యాగాలను స్పూర్తిగా తీసుకుని వారి మార్గాలను అనుసరించాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో సంస్కరణలో తీసుకురానున్నారని, దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం తయారు కాబోతుందన్నారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నేత పర్వత సురేష్, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ, ఉల్లి వీరభద్రరావు, కీర్తి సుభాష్, రామారావు ,ఎళ్ల జగదీష్ అంబటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వేణుమాధవ్ స్వామి ఆలయ వార్షికోత్సవం



**శంకవరం ఆగస్టు 15 ప్రభాతవార్త** వేణుమాధవ్ స్వామి ఆలయ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు శంకవరం మండలంలోని కత్తిపూడి లో వేంచేసియున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల వేణుమాధవ్ స్వామి ఆలయ వార్షికోత్సవం పరిష్కరించుకుని ఆలయ పూజారి వి సత్యనారాయణ శర్మ స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో పూలమాలతో సుందరంగా అలంకరించి స్వామి వారి ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకం అష్టోత్తర పూజ నిర్వహించారు ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు .

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం టౌన్ ఆగష్టు 15, ప్రభాతవార్త** అమలాపురం డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ప్రెస్‌క్లబ్ భవనంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్య క్ర మా ని కి ముఖ్యఅతిథిగా అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బషీర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ఎమ్మెల్యే ఆనందరావుతోపాటు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు తదితర నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ దేశంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియా సమాజ మార్పుకు తనవంతు పాత్ర పోషించాలన్నారు. పక్షపాత ధోరణికి తావివ్వకుండా తన, పర అన్న బేధంలేకుండా ఉన్నది ఉన్నట్లు ప్రజల ముందు పెట్టగలిగినప్పుడు సమాజ శ్రేయస్సు సుసాధ్యం కాగలదన్నారు. ఎందరో త్యాగ మూర్తులు పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య దేశంలో ప్రజలంతా స్వేచ్ఛాయుత జీవనం సాగించేందుకు, వ్యవస్థలు సక్రమంగా నడిచేందుకు మీడియా తన పాత్రను ఎప్పుడూ కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందరావును, రమణబాబును ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి వట్టికూటి గోవిందరావు, కోశాధికారి జి పండుబాబు ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.ఎన్వీ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చొల్లంగి అప్పాజీ, మాజీ అధ్యక్షులు రంబాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుల సేవలు మరువలేనివి..ఎమ్మెల్యే గిడ్డి



**మామిడికుదురు.ఆగస్టు 15 ప్రభాతవార్త.** స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలు మరువలేని వని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరం మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.అదే విధంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల వద్ద ఆయా విద్యా కమిటీ ఛైర్మన్లు,గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా సర్పంచ్లు,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కుసుమ వనజకుమారి,తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ, ఇంచార్జ్ తహశీల్దార్ కె.శరణ్య, నగరం పోలీసు స్టేషన్ వద్ద ఎస్.ఐ.చైతన్య కుమార్, నగరంలోని ముస్లిం సంఘం వద్ద మత ప్రభోదకులు షబ్బర్ అలీ జైదీ,హుస్సేనీ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద అధ్యక్షుడు మీర్జా ఖాదం హుస్సేన్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మగటపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు మేడిది వీర రాఘవ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు ఆవిష్కరించారు.సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

